RNI-TELTEL/2017/72695

6 జూన్ 2023

శుభ

# తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :91

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బీఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి సీఎం కేసీఆర్ భూమిపూజ



- హైదరాబాద్ సమీపంలోని కోకాపేటలో నిర్మాణం
- 11 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో భవనం
- పార్టీ నేతలకు శిక్షణ, సంబంధిత కార్యకలాపాల కోసం భవనం

వివరాలు 2లో..

## రోడ్డు నెట్ వర్క్ లో చైనాను దాటేసిన భారత్

- భారత్ లో 63,72,613 కిలోమీటర్ల పొడవునా రహదారులు
- అమెరికాలో అత్యధికంగా 68,03,479 కిలోమీటర్ల పొడవునా రహదారులు
- మూడో స్థానంలో చైనా.. 51.98 లక్షల కిలోమీటర్ల నిడివి

వివరాలు 2లో..



# తెలంగాణలో గ్రూప్ 1 యథాతథం

## షెడ్యూల్ ప్రకారం ఈ నెల 11న నిర్వహించండి

## రద్దు కోసం దాఖలైన పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు

- ప్రభుత్వ వాదనలకు సమర్థించిన న్యాయస్థానం
- కమిషన్ సిబ్బందిని రీ షఫ్లింగ్ చేశామన్న ఏజీ
- వచ్చే 6 నెలల్లో 26 పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడి
- ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన ఏజీ
- నిర్వహణను థర్డ్ పార్టీ లేదా యూపీఎస్సీకి ఇవ్వండి
- పారదర్శకత లేకుంటే అభ్యర్థులు నష్టపోతారు
- కోర్టుకు వివరించిన పిటిషనర్ల తరఫు న్యాయవాది



హైదరాబాద్(శుభ తెలంగాణ): టీఎస్పీఎస్సీ గ్రూప్ - 1 ఈ నెల 11న యథాతథంగా సాగనుంది. ప్రిలిమినరీ పరీక్ష రద్దును కోరుతూ దాఖలైన పిటిషన్లను ఇవాళ తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పకడ్బందీగా పరీక్ష నిర్వహించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని, కమిషన్ సిబ్బందిని రీ షఫ్లింగ్ చేశామని అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.8 లక్షల మంది గ్రూప్ 1 కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. 1.59 లక్షల మంది ఇప్పటికే హాల్ టికెట్లను కూడా డౌన్ లోడ్ చేసుకున్నారని ఏజీ.. కోర్టుకు విన్నవించారు. 995 సెంటర్లలో పరీక్షలు నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.పరీక్షకు వారం రోజుల ముందు ఇలాంటి పిటిషన్లు దాఖలు చేయడం సరికాదన్నారు. ఈ వాదనలు నమోదు చేసుకున్న న్యాయస్థానం పేపర్ లీక్ లో అరెస్టయిన వారు ఇంకా సర్వీస్ కమిషన్ లో కొనసాగుతున్నారా..? అన ప్రశ్నించింది. దీనిపై స్పందించిన ఏజీ పేపర్ లీకేజీ వ్యవహారం బయటికి రాగానే ప్రభుత్వం పరీక్షను రద్దు చేసిందనిచెప్పారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని, కేసు విచారణ కొనసాగుతున్నదని, ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 50 మందిపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఏ కమిషన్ పాలకమండలి ఆధ్వర్యంలో పేపర్ లీకైందో.. ఇప్పుడు అదే కమిషన్ పరీక్ష నిర్వహిస్తున్నద న్నారు. 11 ఏండ్ల తర్వాత జరుగుతున్న పరీక్ష ఇదని, థర్డ్ పార్టీ లేదా, యూపీఎస్సీ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పారదర్శకత లేకుంటే అభ్యర్థులు నష్టపోతారని చెప్పారు. పేపర్ లీకైన మిగతా పరీక్షలను నిర్వహించకుండా కేవలం గ్రూప్ 1 మాత్రమే నిర్వహిస్తున్నారని తెలిపారు. విచారణ పూర్తి కాకుండా గ్రూప్%--%1 నిర్వహించవద్దని ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు. దీనిపై స్పందించి హైకోర్టు .. నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారని, దర్యాప్తు అంశాలను కోర్టులు చూసుకుంటాయని పేర్కొంది. ప్రభుత్వ వాదనలు ఏకీభవిస్తూ.. గ్రూప్ 1 రద్దుపై దాఖలైన రెండు పిటిషన్లను కొట్టేసింది.

## మనీశ్ సిసోడియాకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు

- ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన మనీశ్ సిసోడియా
- సిసోడియా భార్యకు అనారోగ్యం
- మధ్యంతర బెయిల్ కోరుతూ సిసోడియా పిటిషన్
- తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు
- భార్యను కలిసేందుకు మరో అవకాశం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా బెయిల్ ప్రయత్నాలు ఫలించలేదు. భార్యకు అనారోగ్యంగా

వివరాలు 2లో..

## వాషింగ్ పౌడర్ నిర్మా కేసీఆర్ కు సైతం పనిచేసినట్టుంది



- నిర్మల్ సభలో కేసీఆర్ ఆశ్చర్యకర ప్రసంగం
- ఎక్కడా బీజేపీ మాటెత్తకుండా కాంగ్రెస్ నే టార్గెట్ చేసిన వైనం
- బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ బయటపడిందన్న షర్మిల
- రహస్య ఒప్పందాలు బయటపెట్టాలని డిమాండ్

వివరాలు 2లో..

## తొమ్మిదేళ్లయినా.. ఒక్క హామీ కూడా అమలు కాలేదు



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేసీఆర్ ప్రభుత్వంలోకి వచ్చేందుకు ఆనాడు కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి. అన్ని రంగాల్లో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుందని, అధికారులు బీఆర్ఎస్ కు

వివరాలు 2లో..

## మ్యాజిక్ చేసైనా డబ్బులు సంపాదిస్తా

- జోధ్‌పూర్ ప్రజలకు తాను ప్రథమ సేవకుడినన్న రాజస్థాన్ సీఎం
- ఈ ప్రాంత అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని వెల్లడి
- అవసరమైతే మ్యాజిక్ ప్రదర్శనలు ఇచ్చి డబ్బులు సంపాదిస్తానని వ్యాఖ్య
- ప్రొఫెషనల్ మెజీషియన్ల కుటుంబంలో పుట్టిన అశోక్ గెహ్లాట్

వివరాలు 2లో..



## కాంగ్రెస్ ఎన్నడూ సాకులు చెప్పలేదు..

### నైతిక బాధ్యత వహించడానికి సిగ్గుపడలేదు



- మోదీ వెనుక అద్దంలో చూస్తూ ఇండియన్ కారును నడుపుతున్నారన్న రాహుల్
- ఒడిశాలో రైలు ప్రమాదం ఎందుకు జరిగిందంటే.. గతంలో కాంగ్రెస్ చేసిందని చెబుతారని సెటైర్
- ప్రధాని, బీజేపీ నేతలు గతాన్నే తవ్వుతారని, భవిష్యత్ ను ఆలోచించరని మండిపాటు
- వారి వైఫల్యాలకు గతంలోని వ్యక్తుల్ని, ప్రభుత్వాలను నిందిస్తుంటారని విమర్శ
- కాంగ్రెస్ హయాంలో దుర్ఘటన జరిగితే నైతిక బాధ్యతగా రైల్వే మంత్రి రాజీనామా చేశారని వ్యాఖ్య

వివరాలు 2లో..

## గద్వాల జిల్లాలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారుల మృతి

### కృష్ణా నదిని చూసేందుకు ఆటోలో వెళ్లిన 11 మంది

### ఈత రాక మునిగిపోయిన నలుగురు చిన్నారులు

### మృతదేహాలను వెలికి తీసిన పోలీసులు

### మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలోని గద్వాల జిల్లాలో విషాదం నెలకొంది. ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఇటిక్యాల మండలం మంగంపేట వద్ద చిన్నారులు కృష్ణా నదిలో ఈతకు దిగారు. లోతు ఎక్కువగా ఉండడంతో నలుగురు మునిగిపోయారు. మృతి చెందినవారిని అఫ్రీన్ (17), సమీర్ (8), రిహాన్ (15), నౌసీన్ (7) అని గుర్తించారు. ఈ ఘటనలో మృతుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. ఘటన స్థలి వద్ద ఆర్తరోదనలు మిన్నంటుతున్నాయి. అలంపూర్ నియోజవకర్గంలో కృష్ణా నదిని చూసేందుకు 11 మంది

వివరాలు 2లో..

# తొమ్మిదేళ్లయినా.. ఒక్క హామీ కూడా అమలు కాలేదు

- మొదటి పేజి తరువాయి

తొత్తులుగా పని చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వారే బీఆర్ఎస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

**ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా**

సీఎం కేసీఆర్ రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్నా.. ఎన్నికల ముందు కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను 9 ఏళ్లలో ఏఒక్కటే చేయలేదని కాంగ్రెస్ నేత జానారెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్ష తీర్చేందుకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, కానీ, తెలంగాణ వచ్చాక నీళ్లు, నిధులు, నియామకాలు ఏ ఒక్కటీ ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తూ.. ప్రశ్నించే గొంతులను రాష్ట్ర ప్రభుత్వం నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు.

**భట్టి పాదయాత్రలో పాల్గొంటా**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తాను కూడా పాల్గొంటానని జానా రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను ప్రజలు భట్టికి వివరిస్తూ వారిలో చైతన్య నింపుతున్నారన్నారంటూ.... అందుకు ఆయనను అభినందిస్తున్నానని జానారెడ్డి అన్నారు. ఆయన పాదయాత్రకు ప్రజలు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. అంతేకాకుండా.. పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు దాటిన తరువాత నల్గొండ జిల్లాలో కొనసాగతుందని.. నల్గొండ జిల్లాలో భట్టి విక్రమార్కతో పాదయాత్ర తాను పాల్గొంటానని వెల్లడించారు.

## బీఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి సీఎం కేసీఆర్ భూమిపూజ

బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయనున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ కేంద్రానికి తెలంగాణ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధినేత కేసీఆర్ సోమవారం శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ సమీపంలోని కోకాపేటలో పదకొండు ఎకరాల విస్తీర్ణంలో పదిహేను అంతస్తుల్లో ఈ మానవ వనరుల కేంద్రాన్ని నిర్మించనున్నారు. పార్టీ నేతలకు శిక్షణ, సంబంధిత కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా ఈ భవనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కేసీఆర్ చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన పలువురు నేతలు హాజరయ్యారు.

## గద్వాల జిల్లాలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారుల మృతి

- మొదటి పేజి తరువాయి

ఆటోలో వెళ్లారు. నదిలో దిగిన చిన్నారులకు ఈత రాకపోవడంతో నీట మునిగారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు నది వద్దకు చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు.

## వాషింగ్ పౌడర్ నిర్మా కేసీఆర్ కు సైతం పనిచేసినట్టుంది

**హైదరాబాద్ పెన్ పవర్:**నిర్మల్ సభలో ఎక్కడా బీజేపీ మాటెత్తకుండా కేసీఆర్ చేసిన ప్రసంగంపై వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు. వాషింగ్ పౌడర్ నిర్మా కేసీఆర్ కు సైతం పనిచేసినట్టుంది... నిర్మాతో నిర్మల్ వేదికగా దొర ముసుగు తొలగింది... బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ బయటపడిందని విమర్శించారు. కారు-కమలం రెండూ ఒక్కటేనన్న తళతళ మెరుపు కేసీఆర్ ముఖంలో కనపడిందని వ్యంగ్యం ప్రదర్శించారు. నోరు విప్పితే బీజేపీని తిట్టే కేసీఆర్ దొర మోదీని పల్లెత్తు మాట కూడా అనడంలేదని షర్మిల వెల్లడించారు. బిడ్డ లిక్కర్ స్కాంలో దొరకగానే ఢిల్లీకి వెళ్లి రహస్యంగా బీజేపీకి పొర్లుదండాలు పెట్టాడని విమర్శించారు. కొడుకు రియల్ ఎస్టేట్ మాఫియా బయటపడకుండా బీజేపీ అధిష్ఠానం ముందు మోకరిల్లాడని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోచుకున్న లక్ష కోట్ల గురించి అడగొద్దని బీజేపీకి సలాం కొట్టాడని షర్మిల ఆరోపించారు. అవసరానికి తగినట్టుగా వేషాలు మార్చుతూ, జనాలను పిచ్చోళ్లను చేయడమే బీజేపీ బీఆర్ఎస్ రహస్య అజెండా అని విమర్శించారు.

"నువ్వు కొట్టినట్టు నటించు... నేను ఏడ్చినట్టు నటిస్తా... ఇన్నాళ్లపాటు బీజేపీతో కేసీఆర్ నడిపించిన దోస్తానా ఇదే. ఇంతకూ మీరు నడిపే రహస్య స్నేహం ప్రీ పోల్ ఒప్పందమా, పోస్ట్ పోల్ ఒప్పందమా? కమలం ముసుగు కప్పుకుని కారులో తిరిగే కేసీఆర్ దొరా... అసలు విషయం బయటపెట్టు. కేసీఆర్ అవినీతి గురించి మాట్లాడని బీజేపీ సైతం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి.

రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కు మద్దతు తెలపడమే బీజేపీ రహస్య ఒప్పందమా? బీజేపీ అభ్యర్థులు కేసీఆర్ కు సప్లయింగ్ కంపెనీలా మారడమే సీక్రెట్ అగ్రిమెంటా? కేసీఆర్ కు సీట్లు తక్కువ పడితే ఎమ్మెల్యేలను అందించడమే తెర వెనుక ఒప్పందమా? ఏ ఒప్పందం లేకపోతే కేసీఆర్ అవినీతిపై చర్యలు ఏవి? కవిత అరెస్టుపై ఎందుకీ సాగతీత? తక్షణమే బీజేపీ నోరు విప్పాలని వైఎస్సార్టీపీ డిమాండ్ చేస్తోంది" అని షర్మిల స్పష్టం చేశారు.

## ఆ విషయం లో బెంగళూరు ను దాటేసిన హైదరాబాద్



భారతదేశం లో అనేక నగరాలు ఉన్న కొన్ని నగరాల్లో మాత్రమే ఆఫీసు లు ఓపెన్ చేయడానికి నేషనల్ కంపెనీలు సహా ఇంటర్నేషనల్ కంపెనీ లు ఆసక్తి చూపిస్తూ ఉంటాయి. తాజా గా బెంగళూరు నగరాన్ని హైదరాబాదు నగరం హైయెస్ట్ న్యూ ఆఫీస్ సప్లై విషయంలో క్రాస్ చేసిన ఘటన ఆసక్తికరంగా మారింది. భారత దేశంలో ఉన్న టాప్ 7 నగరాల కు సంబంధించిన ఆఫీస్ పేస్ మార్కెట్ 2023 ఫైనాన్షియల్ ఇయర్ లో మిశ్రమ పెర్ఫార్మన్స్ ని ఎక్స్పీరియన్స్ చేసింది. ఫస్ట్ ఆఫ్ సెకండ్ ఆఫ్ కంటే ఎక్కువ పర్ఫామెన్స్ చేయడం మనం గమనించవచ్చు. తాజాగా అనారోగ్య రీసెర్చ్ ప్రకారం బెంగళూరు నగరాన్ని హైదరాబాదు నగరం న్యూ ఆఫీస్ సప్లై విషయంలో దాటేసి ముందుకు వెళ్ళింది.

2023 ఫైనాన్షియల్ ఇయర్ లో హైదరాబాదు లో 14.94 మిలియన్స్ స్క్వేర్ ఫీట్ కొత్త ఆఫీసు లో ఏర్పాటు అయ్యాయి టోటల్ టాప్ 7 నగరాల లో ఈ షేర్ 31 శాతం గా నిలిచింది. గత ఏడాది అంటే 2022 ఫైనాన్షియల్ ఇయర్ కంటే 27% కొత్త ఆఫీస్ పేస్ పెరిగినట్లు అయింది. మరో పక్క బెంగళూరు 12.66 మిలియన్ స్క్వేర్ ఫీట్ తో రెండవ స్థానాన్ని దక్కించుకుంది. ఇక దానికి 26% షేర్ లభించినట్లు అయింది. గతం కంటే 13% ఈ కొత్త ఆఫీస్ పేస్ ఏర్పాటు అవ్వడం తగ్గింది. మరో పక్క నేషనల్ క్యాపిటల్ రీజియన్ ఎన్సిఆర్ 8.82 మిలియన్ స్క్వేర్ ఫీట్ దగ్గరగా కొత్త ఆఫీస్ స్పేస్ ఏర్పాటయింది. దాదాపు గా ఈ 2023 ఫైనాన్షియల్ ఇయర్ లో 52% ఆఫీస్ పేరు పెరిగినట్లు అయింది. మరొక పక్క ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ లో 4.18 మిలియన్స్ స్క్వేర్ ఫీట్ కొత్త ఆఫీస్ పేస్ ఏర్పాటు అవ్వగా గత ఏడాది కంటే 46% తగ్గుదల కనిపించింది. ఒకపక్క లే ఆఫ్ఫ్ జరుగుతున్నాయని చెబుతున్న కొత్త ఆఫీస్ పేస్ క్రియేషన్ మాత్రం ముందు ముందుకు దూసుకుపోతున్నట్లే కనిపిస్తోంది. ఏదేమైనా కొత్త ఆఫీస్ పేస్ క్రియేట్ అయింది అంటే కొత్త ఉద్యోగాలు కూడా దక్కుతున్నట్లే.

## విమానంలో నగ్నంగా... ఏమిటీ వింతప్రయాణాలు!

అతితక్కువ సమయంలో సుదూర ప్రాంతాలను చేరుకోవడానికి విమాన ప్రయాణాలపైనే మెజారిటీ ప్రజలు ఆదారపడుతుంటారు. పైగా విమాన ప్రయాణాలు ప్రజలకు మరింత అందుబాటులోకి వచ్చిన రోజులివి. దీంతో ఖర్చు కాస్త ఎక్కువ అని అనిపించినా.. అంతకుంచి సమయం విలువైనది కదా అనేది దానికి అనుబంధంగా వినిపించే సమాదానం. అయితే ప్రపంచంలో వింతైన విమాన ప్రయాణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. వియత్నా దేశంలోని "వియట్ జెట్ ఏవియేషన్" సంస్థ సీఈఓ గ్యుయెన్ థి ఫుఓంగ్ థావ్ కు ఒక సరికొత్త ఆలోచన వచ్చింది. అదేమిటంటే... బికినీ ధరించిన మహిళలను విమాన ఎయిర్ హోస్టెస్ లుగా తీసుకురావాలని. దీన్ని ఒక కొత్త వ్యూహంగా ఆయన అభివర్ణించుకున్నారు కూడా. అందులో భాగంగా... హవాయి డ్యాన్స్ చేస్తూ బికినీలో మాత్రమే పనిచేసే మహిళలు తన స్వదేశీ విమానయాన సంస్థలో పనిచేస్తే బాగుంటుందని భావించారు.ఇదే క్రమంలో ప్రసిద్ధ అమెరికన్ రెస్టారెంట్ చైన్ హూటర్స్ చమత్కారమైన ఆలోచనతో ముందుకు వచ్చింది. ఎయిర్ లైన్స్ కంపెనీలతో ఈ సంస్థ గతంలో ఒక డీల్ కుదుర్చుకుంది. అందులో భాగంగా... ఇద్దరు హూటర్స్ గర్ల్స్ ఫ్లైట్ అటెండెంట్లు... చిన్నచిన్న దుస్తులు స్కర్టులు ధరించి ప్రయాణికులను పలకరిస్తూ వయ్యారాలు ఒలకబోస్తూ వారికి రకరకాల ఆతిథ్య సేవలు అందించేవారు. అయితే తాజాగా ఈ సంస్థ ఎయిర్ సేవల్ని నిలిపేసింది!



ఇక 2015లో మలేషియాలో ప్రారంభించబడిన రయానీ ఎయిర్ లైన్స్ సంస్థ తీరు మరీ దారుణంగా ఉందనే కామెంట్లు వినిపించేవి. ఈ విమానాల్లో పనిచేసే మహిళా ఫ్లైట్ అటెండెంట్లు అందరూ హిజాబ్ ధరించాలని కఠినమైన ట్రావెల్ కోడ్ ను తెరపైకి తెచ్చింది. అంతేకాకుండా... ప్రార్థనలు చేసిన తర్వాతే ప్రయాణికులను విమానంలోకి అనుమతించాలనే రూల్ ను తీస్కొచ్చింది. ఇక విమానంలో మద్యపానాన్ని కూడా నిషేధించారు. విమానాల ప్రయాణం మొత్తం ఇస్లామిక్ చట్టాల ప్రకారమే జరిగేది. దీంతో ప్రారంభించబడిన తర్వాత ఏడాదిలోనే ఈ ఎయిర్ లైన్స్ ని మూసివేశారు.

ఇక ఇప్పుడు చెప్పుకునే ఎయిర్ లైన్స్ పూర్తి డిఫరెంట్ గా నడుస్తుంది. జర్మన్ నగరమైన ఎర్ఫర్ట్ నుంచి ప్రముఖ బాల్టిక్ సీ రిసార్ట్ కు ఎటువంటి బట్టలూ లేకుండా ప్రయాణికులను తీసుకెళ్లాలనే వింత ఆలోచనతో ఒక జర్మన్ ఎయిర్ లైన్ కంపెనీ ముందుకు వచ్చింది. అవును 2008లో ప్రారంభమైన ఈ ఎయిర్ లైన్స్ సంస్థ తీసుకొచ్చిన రూల్స్ ప్రకారం... ప్రయాణికులు విమానం ఎక్కేటప్పుడు దిగేటప్పుడు మాత్రమే దుస్తులు ధరించాలి. విమానంలో ఉన్నంత సమయం పూర్తిగా నగ్నంగా ఉండాలి!!

## కాంగ్రెస్ ఎన్నడూ సాకులు చెప్పలేదు..

ప్రధాని మోదీ వెనుక అద్దంలో చూస్తూ భారతదేశం అనే కారును నడుపుతున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ ఎప్పుడూ గతం గురించి మాత్రమే మాట్లాడుతుందని, భవిష్యత్తు గురించి ఆలోచించదని చెప్పారు. భవిష్యత్ గురించి ఆలోచించే సామర్థ్యం బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు లేవని ఎద్దేవా చేశారు. ద్వేషాన్ని ద్వేషంతో తెంచలేమని, ప్రేమతో మాత్రమే నివారించగలమని చెప్పారు.

అమెరికా పర్యటలో ఉన్న రాహుల్ గాంధీ.. న్యూయార్క్‌లోని జవిట్స్ సెంటర్‌లో భారత సంతతి ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. "మీరు వారిని (బీజేపీ) ఏదైనా అడగండి. వారు వెనక్కి తిరిగి (గత ప్రభుత్వాలే కారణమని).. నిందలు వేస్తారు. ఒడిశాలో రైలు ప్రమాదం ఎందుకు జరిగిందని అడిగితే.. 50 ఏళ్ల కిందట కాంగ్రెస్ చేసిందని చెబుతారు" అని మండిపడ్డారు. ఏం జరిగినా గత ప్రభుత్వాలను విమర్శించడమే బీజేపీ పని అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన దుర్ఘటనలకు నైతిక బాధ్యత వహించి అప్పటి రైల్వే మంత్రి రాజీనామా చేశారని రాహుల్ గుర్తుచేశారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన రైలు ప్రమాదం నాకు గుర్తుంది. తప్పు బ్రిటిష్ వాళ్లదని, వారివల్లే ప్రమాదం జరిగిందని నాడు కాంగ్రెస్ చెప్పలేదు. 'ఇది నా బాధ్యత. కాబట్టి నేను రాజీనామా చేస్తాను' అని అప్పుడు కాంగ్రెస్ మంత్రి చెప్పారు. ఇప్పుడు ఇదే మన దేశంలో ఉన్న సమస్య. సాకులు చెబుతున్నారు. తప్పులను ఒప్పుకోవడం లేదు" అని ఆరోపించారు. కానీ తమ పార్టీ నైతిక బాధ్యత వహించడానికి ఏనాడూ సిగ్గుపడలేదని అన్నారు.

దేశంలో రెండు సిద్ధాంతాల మధ్యే పోరాటం జరుగుతోందని రాహుల్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య పోరును గురించి మాట్లాడుతూ.. "ఇది మహాత్మా గాంధీ, నాథురాం గాడ్సేల మధ్య పోరాటం. గాంధీజీ ముందుచూపు గలవారు.. ఆధునికుడు.. ఓపెన్ మైండెడ్. అదే గాడ్సే గతం గురించి మాట్లాడారు.. భవిష్యత్ గురించి మాట్లాడలేదు.. ఆయన కోపం, ద్వేషంతో ఉన్నారు" అని చెప్పుకొచ్చారు.

"ఆయన (మోదీ) ఇండియా అనే కారును నడిపే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ముందుకు చూడకుండా కారు వెనుక అద్దంలో చూసి నడుపుతున్నారు. కారు ముందుకు పోకుండా, ఎందుకు ప్రమాదాలకు గురవుతోందో ఆయనకు అర్థం కావడం లేదు. దేశంలో ప్రస్తుతం ఇదే పరిస్థితి ఉంది. ప్రధాని, మంత్రులు, బీజేపీ నేతలు, ఆర్ఎస్ఎస్.. అంతా ఎప్పుడూ భవిష్యత్తు గురించి మాట్లాడినట్లు మనకు కనిపించదు. వారెప్పుడూ గతాన్నే తవ్వుతారు. వారు ముందుకు చూడలేకపోతున్నారు. వారి వైఫల్యాలకు గతంలోని వ్యక్తుల్ని, ప్రభుత్వాలను నిందిస్తుంటారు' అని వ్యాఖ్యానించారు.

## మనీశ్ సిసోడియాకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు

- మొదటి పేజి తరువాయి

ఉందంటూ 6 వారాలకు తాత్కాలిక బెయిల్ ఇవ్వాలని సిసోడియా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన భార్యను చూసుకునేందుకు తానొక్కడ్నే ఉన్నానని, అందువలన మధ్యంతర ప్రాతిపదికన బెయిల్ మంజూరు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. బెయిల్ కోసం ఆశగా ఎదురుచూసిన ఆయనకు మరోసారి చుక్కెదురైంది. సిసోడియా మధ్యంతర బెయిల్ పిటిషన్ ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. అయితే, భార్యను చూసేందుకు సిసోడియాకు అనుమతించింది. ఏదైనా ఒకరోజు తన నివాసం వద్ద కానీ, ఆసుపత్రిలోనైనా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో భార్యను కలిసేందుకు ఆమోదం తెలిపింది. భార్యను కలిసేందుకు సిసోడియాకు కోర్టు శనివారం అనుమతిచ్చినప్పటికీ, సిసోడియా నివాసానికి వెళ్లేసరికి అప్పటికే ఆయన భార్య ఆసుపత్రిలో చేరారు. దాంతో సిసోడియా తన భార్యను కలవలేకపోయారు. ఈ నేపథ్యంలో, భార్యను కలిసేందుకు సిసోడియాకు కోర్టు మరో అవకాశం ఇచ్చింది.

## రోడ్డు నెట్ వర్క్ లో చైనాను దాటేసిన భారత్

రహదారి నిడివి (నెట్ వర్క్) విషయంలో చైనాను భారత్ వెనక్కి నెట్టేసింది. 63,72,613 కిలోమీటర్ల పొడవునా రహదారులతో (అన్ని రకాల రహదారులు) భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. రహదారుల విషయంలో అన్ని దేశాల కంటే అమెరికా ముందుంది. ఆ దేశంలో 68,03,479 కిలోమీటర్ల పొడవైన రహదారులు ఉన్నాయి. ఈ రెండింటి తర్వాత చైనా మూడో స్థానంలో ఉంది. ఆ దేశంలో 51,98,000 కిలోమీటర్ల పొడవునా రహదారి వసతులు ఉన్నాయి. బ్రెజిల్ లో 20,00,000 కిలోమీటర్ల మేర రహదారులు ఉన్నాయి. రష్యా ఐదో స్థానంలో ఉంది. ఆ దేశంలో రహదారుల నిడివి 15,29,373 కిలోమీటర్ల పొడువునా విస్తరించింది. 10,53,215 కిలోమీటర్ల పొడవైన రహదారులతో ఫ్రాన్స్ ఆరో స్థానంలో ఉంది. కెనడా ఈ విషయంలో ఏడో స్థానంలో ఉంది. ఈ దేశంలో 10,42,300 కిలోమీటర్ల పొడవునా రహదారులు విస్తరించి ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 8,73,573 కిలోమీటర్లు, మెక్సికో 8,17,596 కిలోమీటర్లు, దక్షిణాఫ్రికా 7,50,000 కిలోమీటర్ల రహదారులతో కలిగి టాప్-10లో ఉన్నాయి.

## మ్యాజిక్ చేసైనా డబ్బులు సంపాదిస్తా

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పూర్ ప్రజలకు తాను ప్రథమ సేవకుడినని అన్నారు. జోధ్ పూర్ అభివృద్ధి కోసం అవసరమైతే మ్యాజిక్ చేసైనా సరే డబ్బులు సంపాదిస్తానని చెప్పుకొచ్చారు. కొత్తగా నిర్మించిన 'రావు జోధా మార్గ్' ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెహ్లాట్ మాట్లాడుతూ.. "42 ఏళ్ల క్రితం ఈ ప్రాంతం నుంచి నేను తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యాను. అప్పుడు జోధ్‌పూర్ ఎలా ఉండేది? నీళ్లు లేవు.. రైళ్లు లేవు. కానీ ఈ రోజు పరిస్థితులు మారిపోయాయి. నీటి సరఫరా, విద్యుత్, రైళ్లు, రోడ్లు, విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాలు అన్నీ సమకూర్చగలి గాను" అని చెప్పారు. జోధ్‌పూర్‌పై ఎవరైనా అధ్యయనం చేస్తే.. అభివృద్ధి అంటే ఏంటో కచ్చితంగా తెలుసుకుంటారని అన్నారు. ఇలాంటి గొప్ప పట్టణానికి యునెస్కో వారసత్వ హోదా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. "ఈ ప్రాంత అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తా. అవసరమైతే మ్యాజిక్ ప్రదర్శనలు ఇచ్చి అయినా సరే డబ్బులు సంపాదిస్తా.. అంతేగానీ జోధ్‌పూర్ ప్రజలను నిరాశపర్చను" అని అన్నారు. ప్రొఫెషనల్ మెజీషియన్ల కుటుంబంలో అశోక్ గెహ్లాట్ జన్మించారు. 'మ్యాజిక్' చేస్తానంటూ గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ సెటైర్లు వేసింది. సీఎం తన పదవీకాలంలో కేవలం మ్యాజిక్ ట్రిక్స్ మాత్రమే ప్రదర్శిస్తున్నారని విమర్శించింది. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టుల పేర్లు మార్చి తమవిగా చెబుతున్నారని ఆరోపించింది. "ప్రభుత్వ ఆఫీసుల్లో బంగారం, నగదు దొరికాయి. అది మ్యాజిక్ కాకపోతే మరేంటీ?" అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సీపీ జోషీ ఎద్దేవా చేశారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
6 జూన్ 2023
www.subhatelangana.in


# నాడు తెలంగాణ చీకట్లు..
# నేడు వెలుగులు...
## ఎల్బీనగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి...




**ఎల్బీనగర్** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా విద్యుత్ ప్రగతి కార్యక్రమం నిర్వహించారు.దానిలో మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం విద్యుత్తు రంగంలో సాధించిన విజయం అసాధారణమైనది.ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్తు రంగంలో నమ్మశక్యంకాని విజయాన్ని నమోదు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో అలుముకున్న చిమ్మ చీకట్లను స్వరాష్ట్రంలో తరిమేసి వెలుగులు నింపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు,పరిశ్రమలకు ఇవ్వని విధంగా 24 గంటల నిరంతరాయ విద్యుత్తును అందిస్తున్నారు.వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తూ వ్యవసాయాన్ని పండుగ చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపారు.ఉచిత విద్యుత్తు కోసం ఏటా రూ.12 వేల కోట్ల నిధులు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.గడిచిన తొమ్మిదేండ్లలో ఉచిత విద్యుత్తు,విద్యుత్తు రంగంలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం రూ.75 వేల కోట్లు ఖర్చు చేసింది.తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదంటే రాష్ట్రంలో విద్యుత్తురంగం ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. నిరంతర విద్యుత్తుతో వ్యవసాయం బాగుపడి రైతులకు భరోసా లభించింది.పరిశ్రమలు నిరంతరంగా నడుస్తూ యువతకు ఉపాధి దొరుకుతున్నది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఎల్బినగర్ సర్కిల్ కమిషనర్ మారుతీ దివాకర్,మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, నల్ల రఘుమారెడ్డి,కోసనం వెంకట్ రెడ్డి,సుంకోజు కృష్ణమాచారి,దేరంగుల కృష్ణ,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,చింతల రవికుమార్ గుప్త,రాజిరెడ్డి, తోట మహేష్ యాదవ్, వేములయ్య గౌడ్, ఎల్బినగర్ నియోజకవర్గ బారాస పార్టీ యువజన అధ్యక్షులు ముద్ద కళ్యాణ్,జక్కిడి రఘువీర్ రెడ్డి,చీర శ్రీనివాస్, జగదీష్ యాదవ్,సతీష్ యాదవ్,శరత్ చంద్ర, విద్యుత్ అధికారులు ఎస్ఈ కరుణాకర్ బాబు, డిఈ రామకృష్ణ, రాంమోహన్, సంధ్య రాణి,ఎస్ఏఓ రమణారెడ్డి, పలువురు విద్యుత్ అధికారులు, సిబ్బంది,బారాస పార్టీ నాయకులు,మహిళలు, వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపు లైన్లను పరిశీలించిన: మున్సిపల్ చైర్మన్ , మున్సిపల్ కమిషనర్




నేడు చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్ గడియార స్తంభం రోడ్డు నందు మంచినీటి పైపులైన్లు లీకులకు సంబంధించి 13లక్షలతో కొత్త పైపులు వేసి శాశ్వత పరిష్కారం చేసిన నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. గోవిందరావు, మున్సిపల్ ఏఈ లు జ్యోతి, సిహెచ్.శ్రీనివాస్ మరియు సచివాలయ సిబ్బంది పరిశీలించారు.

## అసిస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ..



చిలకలూరిపేట ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అసిస్ట్, కేఎన్ఏ ఫౌండేషన్ సహకారంతో సుభాని నగర్ లోని 250 మంది ఒంటరి మహిళలకు ఐదు లక్షల రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులను సంస్థ డైరెక్టర్ జాస్తి రంగారావు పంపిణీ చేశారు. కె.ఎన్. ఏ ఫౌండేషన్ ద్వారా 12 నెలలపాటు ప్రతి నెల నిత్యావసర సరుకులు 250 మందికి అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జాస్తి కృష్ణా హరీష్, విష్ణు ప్రియ అసిస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హత్య.. ఇంట్లో దోపిడి...



**ఎల్బీనగర్ ,** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తొర్రూరు గ్రామంలో అర్ధరాత్రి దోపిడి దొంగల వృద్ధురాలు సత్తమ్మ ఇంట్లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. సత్తమ్మ హత్య చేసి ఆమె వద్ద ఉన్న సుమారు 20 తులాల బంగారు ఆభరణాలను తీసుకెళ్లిన దొంగలు, నిన్న మధ్యాహ్నం వనస్థలిపురం ప్రశాంతనగర్ లో తన కొడుకు ఇంటి వద్ద నుండి వచ్చింది రాత్రి 11 తన కొడుకుతో మాట్లాడడం జరిగిందని సమాచారం సోమవారం ఉదయం ఇంటి తలుపులు తీసి ఉండటం సత్తమ్మ నిద్ర లేవకపోవడంతో చుట్టుపక్క వాళ్లు చూసి సత్తమ్మ తలకు గాయం అవడం దగ్ధం లో కింద పడి ఉండడంతో ఆమె మృతి చెందిందని తెలుసుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ, వనస్థలిపురం ఏసిపి పురుషోత్తం రెడ్డి, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ తో కలిసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దోపిడీ ఒక్కరు చేశారా లేక ముఠాగా ఏర్పడి ఈ దారుణానికి వడిగట్టారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్న హయత్ నగర్ పోలీసులు, తెలిసినవాళ్లు ఈ హత్య చేశారా లేకపోతే ఏదైనా వచ్చారా ఇక్కడ అర్థం చేసి దోపిడీ చేసిన అనంతరం ఎక్కడికి వెళ్లారన్న కోణంలో సీసీ కెమెరాల్లో పరిశీలిస్తున్న పోలీసులు.

## ఎంతో మందికి ఆకలి తీరుస్తున్న ప్రత్తిపాటి ఫౌండేషన్



చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. గడియార స్తంభం సెంటర్ లో రోజూ వివిధ రకాల వంటకాలతో అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు, ఎంతోమందికి కడుపునిండా భోజనం పెడుతున్నారు. పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించే లక్ష్యంతో ప్రత్తిపాటి ఫౌండేషన్ 'అన్న క్యాంటీన్' సేవలను ప్రారంభించింది. 7వ రోజు 420 మందికి భోజన వసతి కల్పించారు. పేదల పెన్నిధిగా ప్రత్తిపాటి పుల్లారావు... మాలాంటి ఎంతోమంది అభాగ్యుల ఆకలి తీరుస్తున్నారని నిరుపేదలు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జరుగుమల్లి చిన్నయ్య , పట్టణ యూనిట్ ఇంచార్జ్ కె.బి రోడ్డు మస్తాన్ వలి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవీంద్ర , పట్టణ %ాజ% సెల్ ప్రధాన కార్యదర్శి మాణిక్యరావు , 25 వ వార్డు అధ్యక్షులు మిద్దిలీ పూర్ణ సింగ్ , పట్టణ ఐటిడిపి ఉపాధ్యక్షులు అద్దంకి ఉదయ్ శంకర్ సింగ్, ఖరీము పలువురు నాయకులు ఉన్నారు.

## గట్టు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భక్తులు



**ధర్మసాగర్** , జిల్లా వేలేరు మండలం మల్లి కుదుర్ల గ్రామ శివారులోని శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఒగ్గు పూజారుల సమక్షంలో భక్తులు పట్నాలు వేసి బోనాల సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు

## ప్రభుత్వ సంస్కరణలు, ఉద్యోగుల కృషితోనే నిరంతర విద్యుత్ సరఫరా

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,అదనపు కలెక్టర్ తిరుపతి రావు
- రాష్ట్ర ప్రగతిలో అత్యంత కీలకమైన విద్యుత్ రంగం
- వ్యవసాయ సాగు రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్
- నిరంతర విద్యుత్తే తెలంగాణ ప్రగతికి సోపానం



**ఇబ్రహింపట్నం,** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూర్ కళ్లెంజంగారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన విద్యుత్ విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...
తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో విద్యుత్ రంగంలో సాధించిన పురోగతి అనన్య సామాన్యమైనదని అన్నారు. దీనికై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంస్కరణలు, విద్యుత్ ఉద్యోగులు చేసిన కృషితోనే ఇది సాధ్యమయ్యిందని ప్రశంసించారు.దేశానికి తెలంగాణ రాష్ట్ర వెలుగుల పంట అని, నిరంతర కరెంటుతోనే తెలంగాణలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా 24గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన బీఆర్ఎస్ ప్రభుత్వమని, తెలంగాణ వస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరేసే పరిస్తితి వస్తుందని గత నాయకులు చేసిన హేళన మాటలను వమ్ము చేసిన నాయకుడు కేసీఆర్ అని, అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేసి చూపిస్తున్న దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు.అన్ని వర్గాల వారికి 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ఆ శాఖ ఉద్యోగులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, వారి కృషిని ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.
మెరుగైన రోడ్లు, రవాణా, నీటి వసతి,శాంతి భద్రతలు వంటి మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యుత్ ను అందించే వ్యవస్థ ఉన్నప్పుడే ఆయా ప్రాంతాలు అన్ని రంగాల్లో త్వరితగతిన అభివృద్ధిని సాధిస్తాయని అన్నారు.గతంలో 11సబ్ స్టేషన్లు ఉన్న మన నియోజకవర్గం ఇప్పుడు 33 సబ్ స్టేషన్లతో కళకళలాడుతుందని, ముఖ్యంగా రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇచ్చే దేశంలో ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డిఇ యాదగిరి, ఏఈ శ్రీనివాస్,సందీప్,ఎంపిపిలు కృపేష్ నర్మద, జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్మన్ స్వప్న చిరంజీవి,ఎంపిడిఓ విజయలక్ష్మి,వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, విద్యుత్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా.. ఐదుగురు మృతి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడగా ఐదుగురు మృతి చెందారు. మరో 20 మంది గాయపడ్డారు. వారిని గుంటూరు జీజీహెచ్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్లో 40 మంది ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## కీ.శే.బొల్లంపల్లి మోహన్ రావు చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు...



**ఎల్బీనగర్ ,:** బారత జాగృతి రంగా రెడ్డి జిల్లా యూత్ అద్యక్షులు సందీప్ కుమార్ తండ్రి కీ.శే.బొల్లంపల్లి మోహన్ రావు (68 సంవత్సరాలు) గత ఏప్రిల్ నెల 29వ తేదిన స్వర్గస్థులైన్నారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యురాలు, భారత జాగృతి అద్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి నగర్ ఎన్.జి.ఓస్ కాలనీలోని వారి నివాసానికి విచ్చేసి కీ.శే.బొల్లంపల్లి మోహన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్ధించారు. అనంతరం సందీప్ కుమార్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్,హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్, మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్,జిట్టా రాజశేఖర్ రెడ్డి, సామ రమణా రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, కోతి నర్సి రెడ్డి, మాధవరం నరసింహా రావు,గోపిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, సతీష్ యాదవ్, భూపేష్ రెడ్డి, సుర్వి రాజు గౌడ్,అర్చనా సేనాపతి,కత్తుల రాంబాబు, పవన్ కుమార్, రమణా రెడ్డి, వెంకట కృష్ణ చౌదరి, గట్టు శ్రీనివాస్, వీరణ్ణ యాదవ్, సుధాకర్, మోహన్, శ్రీకాంత్,మదన్ గౌడ్,మిట్టా రామ్మోహన్ , సుమన్,యాది ముదిరాజ్ , చంద్రకాంత్,టింకు, సంతోష్,నాగరాజు, కాశీనాథ్,షేర్ రమణ్, కిషోర్, రాజు, రాజశేఖర్, వెంకట రెడ్డి, ధనపాల్, శివ యాదవ్, మల్లేష్, గిరి,గౌరీ, పన్నా ముదిరాజ్ ఆనంద్, రఘు, హర్షిత్ చౌదరి, వెంకట్, కోటేష్, మణికంఠ సాయి, శ్రీనివాస్ గుప్త, సురేందర్, రాము యాదవ్, మహ్మద్, నరసింహా రెడ్డి, కిరణ్, అభి,జీవన్,శేఖర్,ప్రశాంత్, పద్మ,,స్వప్న, హరీష్ , శ్రీనివాస్ నాయక్, శాండీ,సాయి, లక్ష్మణ్ , హుస్సేన్ యాదవ్ తదితరులున్నారు.

## రద్దయిన గ్రూప్-1 ప్రిలిమ్స్ టాపర్ల లిస్ట్ బయటపెట్టాలి

- టీఎస్పీఎస్సీ కమిషన్ ను పూర్తిగా రద్దు చేయాలని బీఎస్పీ డిమాండ్
- బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్
- ధమ్ముంటే కెసిఆర్ కేటీఆర్ లను అరెస్టు చేయండి, మమ్ములను కాదు
- టీఎస్పీఎస్సీ కమిషన్ ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్



**ఇబ్రహింపట్నం,** తెలం గాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను రద్దు చేసిన తర్వాతే గ్రూప్ -1 తోపాటు ఇతర పరీక్షలు నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తలపెట్టిన టీఎస్పీఎస్సీ ముట్టడిని పోలీసులు అడ్డుకున్నారు., తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి నేతృత్వంలో జరిగిన 16 పరీక్షల పేపర్లు లీక్ అయినట్లు సిట్, ఈడీ విచారణలో వెలుగు చూసినా కేసీఆర్ ప్రభుత్వం మాత్రం కమీషన్ చైర్మన్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో ఆరోపణలు ఎదుర్కొంటున్న చైర్మన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు జూన్ -11 న రీషెడ్యూల్ విడుదల చేయడం అప్రజాస్వామికమని టీఎస్పీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం తలుచుకుంటే దొంగల చేతికి కూడా చట్టబద్దంగా తాళాలు ఇవ్వొచ్చని నిరూపించిందని బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షలు గ్యార మల్లేష్ అభిప్రాయపడ్డారు. శాంతియుతంగా టీఎస్పీఎస్సీని ముట్టడించిన బీఎస్పీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి, బేగంబజార్ పోలీస్ స్టేషన్ లకు తరలించడం భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ పల్లాటి రాములు, అసెంబ్లీ కార్యదర్శి ప్రహ్లాద్, మండల అధ్యక్షులు మహేందర్, కార్యదర్శి గణేష్, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు మహేందర్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి కృష్ణ, మైసయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర కార్తిక్ పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు



హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లింలకు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 7 నుండి17 వరకు చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రం నుంచి మక్కా మసీదులో పవిత్ర ప్రార్ధనలకు బయలుదేరుతున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మక్కాలో జరిగే హజ్ ఆరాధనను భక్తిశ్రద్ధలతో ఆస్వాదించాలని... రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల మధ్య సామరస్యం నెలకొనాలని హజ్ ఆరాధనల్లో ప్రార్థించాలని యాత్రికులకు విజ్ఞప్తి చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అల్లా ఆశీస్సులతో హజ్ యాత్రను దిగ్విజయంగా 40 రోజులు పూర్తి చేసుకొని క్షేమంగా తిరిగి రావాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. హజ్ యాత్ర సాగించే యాత్రికులు ఆరోగ్యపరంగా, ఇతరత్రా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హజ్ యాత్రలో ఎక్కడా అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లింల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. గతంలో ముస్లింలకు రంజాన్ తోఫా, దుల్హాన్, విదేశీ విద్య, చిరువ్యాపారం చేసుకోవడానికి దుకాన్-మకాన్ పథకం అమలుచేస్తే... వైకాపా ప్రభుత్వం వాటన్నింటినీ రద్దు చేసిందన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేసి పేద ముస్లింలకు ఆర్థికంగా చేయూతనిస్తామని చెప్పారు.

## కోబల్ తండా లో పర్యావరణ దినోత్సవం.

- మొక్కను నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని.
- ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి.
- లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో.




**మహబూబాబాద్ :** గూడూరు మండలం కోబల్ గ్రామ పంచాయతీ పరిధిలోని లైన్ తండాలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం లో భాగంగా పర్యావరణం పరిరక్షణలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి లైన్ తండాలో కార్దాస్ ఇండియా వారి సౌజన్యంతో ఉజ్వల ప్రాజెక్టులో భాగంగా లోడి సాంఘిక సేవా సంస్థ ద్వారా సర్పంచ్ కమల.శ్రీను అధ్యక్షతన ఉజ్వల ప్రాజెక్ట్ ఇంప్లిమేటర్ కుసుమ.సురేష్ ద్వారా మొక్కలు నాటడం జరిగింది. ప్రాజెక్ట్ ఇంప్లిమేటర్ సురేష్ మాట్లాడుతూ ప్రజలు మొక్కలు పెంచనట్లయితే రాబోయే రోజులలో మానవుని మనుగడ ఉండదని కావున పుట్టిన ఏ రోజులలో గాని ఇతర పర్వదినాలలో గాని ఒక్కొక్కరు ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇంకా మన నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా వినియోగించి భూమిని కలుషితం చేస్తున్నాం. ప్లాస్టిక్ వాడకం తగ్గించినట్టయితే రాబోవు కాలాలలో, భూమి మొత్తం ప్లాస్టిక్ గా మారి ఏ మొక్కలు బ్రతకవు, కావున ప్లాస్టిక్ తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తామని గ్రామస్తులు అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో లోడి కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ కర్ర.పిచ్చిరెడ్డి, మురళి ,యశోద, సర్పంచ్ కమల.కవిత,సదర్ లాల్, మరియు లోడి కోఆర్డినేటర్ కుసుమ.సురేష్ పాల్గొనడం జరిగింది.

## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన: షేక్ జాన్ సైదా



యడ్లపాడు మండలంలో పలు సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న ఐదుగురికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. సోమవారం ఉదయం యడ్లపాడు గ్రామములో ప్రమాదంలో చనిపోయిన డ్రైవర్ శ్రీను కుటుంబానికి 10వేలు, దళిత వాడలో మరణించిన కట్టా పేరయ్య కుటుంబానికి 10 వేలు, లంగ్స్ క్యాన్సర్ తో బాధపడుతున్న కోటి లింగాచారి కి 10వేలు,ప్రమాదంలో గాయపడిన కామిని గోపి కి 10వేలు, వంకాయలపాడు గ్రామములో ప్రమాదంలో గాయపడిన షేక్ రహంతుల్లా కు 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి గృహాలకు వెళ్లి పరామర్శించి జాన్ సైదా 50 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, జాలాది సుబ్బారావు, బి వి రెడ్డి,గొంటు శ్రీనివాసరెడ్డి, మానుకొండ శేషిరెడ్డి, కరీమ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేనావత్ కొమిటి మృతి బాధాకరం నివాళులర్పించిన

- రమావత్ రవీంద్ర కుమార్
- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు

చింతపల్లి మండలం పాలెం తండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నేనావత్ రాము తల్లి నేనావత్ కొమిటి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పాలెం తండ లో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,యస్టిసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రం యాదవ్,చందర్ నాయక్,కుంభం శ్రీశైలం గౌడ్, మాంత్య నాయక్,సిమర్ల శ్రీను యాదవ్, రమేష్ నాయక్, ఇస్లావత్ శంకర్,నేనావత్ బిక్య,మహేష్,తదితరులు పాల్గొన్నారు.




## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి



**కడ్తాల్, రంగారెడ్డి,** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలతో కలిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలకమని,మానవాళి మనుగడకు మొక్కలు ఆధారమని సర్పంచ్ తెలిపారు. కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇప్పటివరకు దాదాపు 50 వేల మొక్కలు నాటి సంరక్షిస్తున్నామని అదేవిధంగా తెలంగాణలో ఏ గ్రామపంచాయతీలో లేని విధంగా, వినూత్నంగా నూతన దంపతులు రెండు మొక్కలు నాటిన తర్వాతనే వారికి వివాహ ధ్రువీకరణ పత్రం అందజేస్తున్నట్లు ఈ క్రమంలో ఇట్టి కార్యక్రమానికి విశేషమైన స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణకు హరితహారం - 2023 లో బాగంగా పదివేల మొక్కలతో కడ్తాల్ గ్రామపంచాయతీ నర్సరీ సన్నద్ధమైందని, ఈనెల తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటనున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల విరివిగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, వార్డు సభ్యులు బిక్షపతి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, రాధాకృష్ణారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, లక్ష్మణ్, మల్లేష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నలూరు నూతన ఎంపీడీఓ కల్పన



పొన్నలూరు మండల నూతన ఎంపీడీఓగా బి. కల్పన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న రత్నజ్యోతి టంగుటూరుకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో నూతన ఎంపీడీఓగా కల్పన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఈవోపీఆర్డీగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఎంపీడీఓగా వచ్చానన్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పంచాయతీ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

# ఘనంగా నిర్వహించిన పర్యావరణ దినోత్సవం



కామారెడ్డి జిల్లా పిట్లం మండల మండల కేంద్రంలోని ఇట్లా గ్రామ పెద్ద చెరువు ఆవరణలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా పిట్లం మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కృషి చేయాలని అన్నారు. పండ్ల చెట్లను మంచి గాలిని చే చెట్లను నీడ ఇచ్చే చెట్లను నాటాలని ప్రతి ఒక్కరు ఇంటి దగ్గర తమ పొలాలలో మొక్కలు నాటుకోవాలని పెంచాలని అవి మానవ మనుగడకు ఎంతో మేలు చేస్తాయని వారు సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శివకుమార్ ,పంచాయతీ కార్యదర్శి యాదగిరి ,మరియు ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సంక్షేమ పాలన షర్మిలమ్మతోనే సాధ్యమైతుంది

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బారీగా
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చేరికలు
- కల్వకుర్తి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కన్వీనర్ అర్జున్ రెడ్డి



**కడ్తాల్,రంగారెడ్డి,** కల్వకుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాజన్న సంక్షేమ పాలన షర్మిలమ్మతోనే సాధ్యమైతుందని కల్వకుర్తి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కన్వీనర్ అర్జున్ రెడ్డి అన్నారు.

కడ్తాల్ మండల్ రేఖ్యతండ గ్రామపంచాయతీ నుండి అత్యధికంగా యువకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వీడి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరడం జరిగింది. మార్పు కోసం కదులుతున్న కల్వకుర్తి యువత కల్వకుర్తి నియోజకవర్గం లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని అర్జున్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి మళ్లీ రాజన్న సంక్షేమ పాలన షర్మిలమ్మతోనే సాధ్యమైతుందని నమ్మి నేడు 20 మంది యువకులు రేఖ్యతండా నుండి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలను వీడి అర్జున్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరిన శ్రీను, గణేష్, హరీష్,నరేష్, వినోద్, శ్రీకాంత్, శ్రీనివాస్, వినోద్, రమేష్, పవన్, మోహన్, శ్రీధర్, వాసు, శ్రీను, పవన్ కుమార్,హరి, శ్రీను నాయక్, వాసు భాష శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల అధ్యక్షులు బొల్గాం నరేష్ గౌడ్, ఫిరోజ్, అరుణ్, శివ, రాకేష్ రెడ్డి, యువజన విభాగ అధ్యక్షుడు శ్రీను, పవన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మొక్కలు నాటిన.. అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి

చిలకలూరిపేట నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్ వి యస్ సి వి ఎస్ హైస్కూలు ఆవరణలో ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులతో కలసి మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి పచ్చనైన ప్రకృతి తో అడవులను పరిరక్షించుకొని పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకొంటూ భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని చెట్లను నాటి వాటిని పరిరక్షించుకుంటే, పరిసరాలు కాలుష్య రహితమై, స్వచ్ఛంగా ఉంటాయని తద్వారా ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట జాయింట్ సెక్రెటరీ కె.శ్రీనివాసరావు యూనియన్ సభ్యులు వాసు, ప్రత్తిపాటి చిన్న, రావిపాటి రాజా, బండారు పెద్ద వీరయ్య, కొండేపాటి రమేష్, పి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు..

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com